క్లుప్తంగా

పవన్ వ్యాఖ్యలకు నిరసన



మండవల్లి: మండవల్లిలో పవన్‌కల్యాణ్ వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం వలంటీర్లు ర్యాలీ నిర్వహించారు. మండవల్లిలో 29 మంది వలంటీర్లు గ్రామ సచివాలయం నుంచి పోలీస్‌స్టేషన్ వరకు నల్లబాడ్జీలు ధరించి ర్యాలీలో పాల్గొన్నారు. సెంటర్‌లో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద పవన్‌కల్యాణ్ ఫొటోలను దహనం చేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పవన్ కల్యాణ్‌పై ఫిర్యాదు చేశారు.

పామర్రు: ఏ స్వార్థం లేకుండా సేవలందిస్తున్న వలంటీర్లపై విమర్శలు చేయడం దారుణమని దీనిని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ తదితరులు మంగళవారం తీవ్రంగా ఖండించారు. స్థానిక ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులతో కలిసి ఎంపీపీ మాట్లాడుతూ ఒంటరి మహిళలను వలంటీర్లు ట్రాప్ చేసి, హ్యూమన్ ట్రాఫికింగ్‌కు పాల్పడుతున్నారంటూ పవన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కితీసుకుని, వలంటీర్లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిస్వార్థంగా సేవలు చేస్తున్న వారిపై చేసిన ఆరోపణలతోనే పవన్, ఆయనకు మద్దతిస్తున్న టీడీపీ పతనం ప్రారంభమైందన్నారు. వలంటీర్లను వృద్ధులు, లబ్ధిదారులు తమ సొంత బిడ్డగా చూసు కుంటున్నారని, దీనిని చూసి ఓర్వలేకే పవన్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, ఎంపీటీసీలు టీ శ్రీనివాసరావు, పీ రత్నకుమారి, నడకుదురు రాజేంద్ర, పరసా జగన్, ఎస్.ఆంజనేయులు, గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్‌లు కె.కస్తూరి, డి.బాల వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

పశువుల ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

గుడివాడ టౌన్(నందివాడ): పశు పోషకుల సంక్షేమం కొరకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎంఎస్ఏ దివాకర్ అన్నారు. మంగళవారం నందివాడ, గుడ్లవల్లేరు మండలాల లోని పశువైద్యకేంద్రాల్లో ఆయన ఆకస్మిక తనిఖీలు చేశారు. సిబ్బంది హాజరు, మందుల వినియోగం, మందుల నిల్వ తదితర అంశాలు క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న హైబ్రీడ్ జొన్న ఐదు కిలోల బ్యాగులను రైతులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు పనివేళల్లో పశుపోషకులకు అందుబాటులో ఉండాలన్నారు.

వానపాముల(పెదపారుపూడి): ప్రభుత్వం పశుపోషకులకు అందిస్తున్న పథకాల గురించి అవగాహన కల్పించాలని జిల్లా పశువైద్యాధికారి ఎంఎస్ఏ దివాకర్ అన్నారు. వానపాముల పశువైద్యశాలను మంగళవారం పరిశీలించారు. పశువైద్యశాలకు చికిత్స కోసం పశువుల సంఖ్య వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు.

నిస్వార్థ సేవకులు..వలంటీర్లు

- ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులు
- కరోనా కాలం నుంచి జగనన్న సురక్ష వరకు ఇంటి వద్దకే సేవలు
- వలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు తగదంటున్న ప్రజలు



కరోనా సమయంలో నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమంలో అధికారులు, వలంటీర్ (ఫైల్)

పామర్రు: ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులు వలంటీర్లు. పింఛన్లు, సంక్షేమ పథకాలు, ఇతర ప్రభుత్వ సేవల సమాచారం ఇవ్వడంలో వీరి సేవలు నిరుపమానం. కరోనా సమయంలో వీరి సేవలు వెలకట్టలేనివి. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గ్రామ వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల ముంగిటకే సర్కారు సేవలను తీసుకువచ్చారు. గ్రామాల్లోని వేలాది మందికి ఉపాధి కల్పించారు. ఈ వ్యవస్థ ద్వారా మెరుగైన సేవలు అందుతున్నాయి. బయో మెట్రిక్ చేయటం నుంచి పింఛన్లు పంపిణీ, వివిధ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు చేర్చటం, కరోనా సమయంలో ఫీవర్ సర్వేలు, తదితర పనులు నిర్వహిస్తూ అధికారుల కలిసి పనిచేసి ప్రభుత్వానికి ప్రజలకు వారధిలా ఉంటున్నారు. వీరి సేవలను కించపరుస్తూ ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

పామర్రు నియోజకవర్గంలో..

పామర్రు నియోజకవర్గంలో 1369 మంది వలంటీర్లు ఉన్నారు. మండలాల వారీగా అవార్డులు పొందిన వలంటీర్లు పామర్రు మండలంలో 301, పెదపారుపూడి లో 187, మొవ్వ మండలంలో 326, పమిడిముక్కల మండలంలో 320, తోట్లవల్లూరులో 235 మంది వలంటీర్లు విధులు నిర్వహిస్తున్నారు. వీరు రోజూ నియోజకవర్గంలోని 2.30 లక్షల మంది ప్రజలకు తమ సేవలను అందిస్తున్నారు.

వెల కట్టలేని సేవలు..



నాపేరు చిట్టూరి రజనీ దేవి. మా వలంటీర్ పేరు ఎస్‌కే అఫీజ్, నేను 6వ వార్డులో ఉంటున్నా. గత మూడున్నర ఏళ్లుగా వలంటీర్‌గా నాకు అఫీజ్ తెలుసు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకాన్ని వివరించి ఆ పథకం అందేలా చూస్తారు. నాకు ఈబీసీ నేస్తం దరఖాస్తులు చేసుకునే సమయంలో నేను కుటుంబ సభ్యులతో కలిసి కాశీ వెళ్లాను. నాకు ప్రతి రోజూ ఫోన్ చేసి ఇక్కడకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని నాపై ఒత్తిడి తెచ్చి దరఖాస్తు చేయించాడు. దీని వల్ల నాకు ఏడాదికి రూ.15 వేల లబ్ధి చేకూరింది. ఈ విధంగా ఎంతో ప్రేమ ఆప్యాయతలతో తనకు ఇచ్చిన పనిని నిబద్ధతగా నిర్వహించాడు. వలంటీర్లపై తప్పుడు ప్రచారంచేయడం చాలా బాధగా ఉన్నది.

వలంటీర్ సేవలు ప్రశంసనీయం



నా పేరు కూనపరెడ్డి పద్మ, మంటాడ, పమిడిముక్కల మండలం. మా వలంటీర్ కంభపు లక్ష్మయ్య. ప్రభుత్వ పథకాల గురించి వివరించి దరఖాస్తు చేయించాడు. నాకు వైఎస్సార్ కాపు నేస్తం, వైఎస్సార్ ఆసరా, సున్నా వడ్డీ, ఒంటరి మహిళ పింఛన్ అందుతున్నాయి. నివేశన స్థలం కూడా మంజూరైంది. ఈ ఆనందంతో గడప గడపకు మా ఊరు వచ్చిన ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌కు కూడా చెప్పాను. ఇదంతా వలంటీర్ చేసిన సేవల వల్లే జరిగింది.

ముఖ్యమంత్రికి రుణపడి ఉంటాం..



నా పేరు మల్లికేశ్వర బీబీ. వానపాముల. ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన వలంటీర్ వ్యవస్థ ద్వారా నా లాంటి వృద్ధులకు మేలు కలుగుతోంది. మా వలంటీర్ పాగోలు ప్రశాంతి 1వ తేదీన ఇంటికి వచ్చి పింఛన్ ఇస్తుంది. నాకు మందులు లేవని చెబితే నర్సుదగ్గర నుంచి మందులు తెచ్చి ఇస్తుంది. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకం గురించి ఇంటికి వచ్చి చెబుతుంది. వలంటీర్ వ్యవస్థ వచ్చిన తరువాత నాలాంటి వృద్ధులకు చాలా బాగుంది. వలంటీర్ వ్యవస్థ తీసుకుని వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డికి ఎప్పుడూ రుణపడి ఉంటాం.

అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయం

- ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్
- కాజ సచివాయం–1లో గడప గడపకు మన ప్రభుత్వం



కాజలో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్

కాజ(మొవ్వ): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సమర్థుడైన పాలకుడని, ప్రజా సమస్యలు తెలిసి ఆయన అన్ని వర్గాల ప్రజలకు లబ్ధిచేకూరే విధంగా సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారని పామర్రు ఎమ్మెల్యే కై లే అనిల్ కుమార్ అన్నారు. మొవ్వ మండలం కాజ సచివాయం–1లో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. బుక్‌లెట్లను అందజేశారు. ఎమ్మెల్యే దృష్టికి విద్యుత్ స్తంభాలు, అంతర్గత రహదారుల అభివృద్ధి, వాటర్ ట్యాప్‌లు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజులపాటి పార్వతి, గ్రామ సర్పంచ్ కొడాలి భవాని, ఎంపీటీసీ పేకేటి వెంకట లక్ష్మి, ఉపసర్పంచ్ మంద శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయులు, ఎంపీడీవో జి.సుధాప్రవీణ్, సవాలయాల మండల కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు, పీఏసీఎస్ చైర్మన్ జోగి రామచంద్రరావు, పార్టీ నాయకులు మత్రిరెడ్డి ఖాజి రెడ్డి, పేకేటి సీతారామిరెడ్డి, వేల్పూరి వెంకయ్య, కొడాలి నాగరాజు, రాయవరపు రాజేష్, పంచాయతీ పాలక మండలి సభ్యులు, పలు శాఖల అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

'జగనన్నకు చెబుదాం' అర్జీలపై విచారణ

పామర్రు: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జగనన్న చెబుదాం' అనే కార్యక్రమం ద్వారా ఎంతో మంది సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతున్నాయని ఉయ్యూరు ఆర్డీవో విజయ్‌కుమార్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీల పరిష్కార కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా పామర్రు నియోజకవర్గంలో 109 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. సమస్యలు పరిష్కారం అయిన తర్వాత సంబంధిత వ్యక్తి వేలిముద్రలను తీసుకుని యాప్‌లో అప్‌లోడ్ చేయడం ద్వారా సమస్య పూర్తి పరిష్కారం అవుతుందని అన్నారు. ఇప్పటి వరకు 90 మందికి పైగా వేలి ముద్రలను తీసుకుని యాప్‌లో అప్‌లోడ్ చేశామన్నారు. ఈకార్యక్రమంలో పామర్రు తహసీల్దార్ వీవీ భరత్‌రెడ్డి, రెవెన్యూ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అర్జీదారులతో మాట్లాడుతున్న ఉయ్యూరు ఆర్డీవో విజయ్ కుమార్

రీ సర్వే పూర్తి చేయాలి

మండల పరిధిలో రీసర్వేపనులను సత్వరమే పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. స్థానిక కార్యాలయంలో వీఆర్వో, వీఆర్యే, సర్వేయర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆర్డీవో మాట్లాడుతూ రీ సర్వే పనులు త్వరిత గతిన పూర్తి చేసి ఈనెలాఖరునాటిని పూర్తి చేసే విధంగా సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ పర్వీన్ సుల్తానా, వీఆర్వోలు, వీఆర్యేలు పాల్గొన్నారు.

రోడ్డు అభివృద్ధికి రూ.12.50 కోట్లు

- రూ.20 లక్షలతో తక్షణ మరమ్మతులు
- ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

మొవ్వ: పామర్రు శివారు నాగపట్నం నుంచి మొవ్వ కోర్డు వరకు రహదారి అభివృద్ధికి రూ.12.50 కోట్ల కేటాయించినట్లు పామర్రు ఎమ్మెల్యే కై లే అనిల్ కుమార్ తెలిపారు. మంగళవారం మొవ్వ గ్రామం నుంచి పెదపూడి మధ్య ప్రమాదకంగా మారిన రహదారిని ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ఆర్ అండ్ బీ ఈఈ ఏ శ్రీనివాసరావుతో కలిసి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రహదారిని ఎఫ్‌డీఆర్ (ఫుల్ డెప్త్ డిక్లరేషన్) టెక్నాలజీతో అభివృద్ధి చేయనున్నామని, నిధుల కేయింపు అయిందని, టెండర్ దశకు చేరుకుందని, పనులు ప్రారంభించే నాటికి ఓ నెల పడుతుందని వివరించారు. ప్రజలు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా తక్షణ మరమ్మత్తులకై మరో రూ.20 లక్షలతో రహదారి పనులను బుధవారం నుంచి ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం భాధ్యతా రాహిత్యంగా వ్యవహరించటం వల్లే నేడు రాష్ట్రంలో రహదారులకు ఈ పరిస్థితి వచ్చిందన్నారు. జెడ్పీటీసీ రాజులపాటి పార్వతి, ఎంపీపీ కొండేటి ఇందిర, మొవ్వ సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు, ఆర్ అండ్ బీ డీఈ కే శ్రీనివాసరావు, ఏఈ రాజశేఖర్‌లతో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తప్పుడు కథనాలు ప్రచురిస్తే సహించం

వైఎస్సార్ సీపీ నేతలు



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

గుడివాడ టౌన్: గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ఆరోగ్యంపట్ల ఏబీఎన్, మహా న్యూస్ చానల్స్‌లో వస్తున్న తప్పుడు ప్రచారాలను వైఎస్సార్ సీపీ నాయకులు ఖండించారు. ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు పాలేటి శివ సుబ్రహ్మణ్యేశ్వరరావు (చంటి) నివాసంలో నాయకులు విలేకరులతో మంగళవారం మాట్లాడారు. ఈనెల 8వ తేదీ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి భవనం ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజినితో కలిసి నానీ పాల్గొన్నారని తెలిపారు. 9వ తేదీ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అడపా వెంకట రమణ (బాబ్జీ) జయంతి వేడుకల్లో పాల్గొన్న అనంతరం గుడ్లవల్లేరు మండలం వేమవరం లోని కొండాలమ్మ దేవస్థానంలో అమ్మవారికి ఆషాఢ సారె పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారన్నారు. ఆదివారం రాత్రి అమెరికా నుంచి హైదరాబాద్‌కు వస్తున్న తన పెద్ద కుమార్తెను రిసీవ్ చేసుకునేందుకు వెళ్లారని తెలిపారు. తిరిగి గుడివాడకు వచ్చి మంగళవారం వైఎస్సార్ సీపీ ప్రతిపక్షంలో ఉండగా చేసిన ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నందుకు పెట్టిన కేసులకు సంబంధించి విజయవాడలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారన్నారు. ఇంత బిజీగా ఉన్న కొడాలి నాని అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉన్నట్లు ఈ తప్పుడు చానల్స్ కథనాలను ప్రచురించడం దురదృష్టకరమన్నారు. దీనిని తాము పూర్తిగా ఖండిస్తున్నామని, ఇలాంటి ప్రసారాలు నిలిపేయకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రజలకు మరింత చేరువగా సేవలు

- పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్
- కొనసాగుతున్న జగనన్న సురక్ష



పామర్రులో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

పామర్రు: ప్రజలకు మరింత చేరువలో ప్రభుత్వ సేవలను అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో పామర్రు సచివాలయం–1 పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఏ రమాదేవి, సర్పంచ్ కేతావతు కస్తూరి, ఉప సర్పంచ్ డి బాల వెంకటేశ్వర రెడ్డి, ఎంపీటీసీలు టీ శ్రీనివాసరావు, కె. నాగమల్లీశ్వరరావు, పీరత్నకుమారి, కో ఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, తహసీల్దార్ వీవీ భరత్‌రెడ్డి, ఎంపీడీవో వై.రామకృష్ణ, గ్రామ కార్యదర్శి సలీం, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

పమిడిముక్కల: మండలంలోని హనుమంతపురం గ్రామంలో దరఖాస్తుదారులకు ధ్రువీకరణపత్రాలు అందజేశారు. ఎంపీడీఓ సుధా ప్రవీణ్, సర్పంచ్ కలపాల రాంబాబు, వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, మాజీ ఎంపీపీ కొంతి వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు మోరంపూడి గంగరాజు, సచివాలయ కన్వీనర్ పరసా జగన్ ధ్రువపత్రాలు పంపిణీ చేశారు.

గుడివాడ టౌన్(నందివాడ): నందివాడ మండలం కుదరవల్లి గ్రామంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి ఆర్.వెంకట్రావు, ఎంపీడీఓ కేవీ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో 206 మంది లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువీకరణపత్రాలు అందజేశారు. ఎంపీపీ పెయ్యల ఆదాం, ఎంపీటీసీ గుజ్జుల చైతన్య జ్యోతి, సర్పంచ్ వసంతల సత్యవతి, వైఎస్సార్ సీపీ నాయకులు గుజ్జుల లాజరు, వసంతల కృష్ణ, కె.నాగరాజు, డిప్యూటీ తహసీల్దార్ మల్లిక తదితరులు పాల్గొన్నారు.

ముదినేపల్లి రూరల్: మండలంలోని దేవపూడి సచివాలయం వద్ద జగనన్న సురక్ష గ్రామసభ మంగళవారం నిర్వహించారు. సభలో తహసీల్దార్ కే శ్రీనివాస్, ఎంపీడీవో పీ మల్లీశ్వరీ 300 మందికి సర్టిఫికెట్లను అందజేశారు. సర్పంచ్ దాసరి అరుణ కుమారి, ఎంపీటీసీ సభ్యుడు గుమ్మడి వెంకటేశ్వర రావు, సొసైటీ అధ్యక్షుడు కట్టా మహేష్, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ అధ్యక్షుడు మోట్రు ఏసు బాబు, నాయకులు శీలం రామకృష్ణ, బొర్రా శేషు బాబు, రాచూరి కుమార్, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వానపాముల(పెదపారుపూడి): మండలంలోని వానపాములలో జగనన్న సురక్ష పత్రాలను లబ్ధిదారులకు ఎంపీపీ గోగం సురేష్ మంగళవారం అందజేశారు. ప్రత్యేకాధికారి ఎంఎస్ దివాకర్,ఎంపీటీవో టీ.సీతామహాలక్ష్మి, తహసీల్దార్ వి.నాగభూషణం, సర్పంచ్‌లు పాతూరి రమేష్, పుణుకొల్లు శివ రామప్రసాద్, గోళ్ళ సోమే శ్వరరావు, పీఏసీఎస్ బ్యాంక్ చైర్‌పర్సన్ పల్లా అరవింద్, సచివాలయ కన్వీనర్ మెండెం ఏలీయా, వైఎస్సార్ సీపీ నేతలు పడాలి రామారావు,డి.నాగార్జున, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ సాగరరాణి, పంచాయతీ కార్యదర్శి సాంబశివరావు, వీఆర్వో దానియేలు పాల్గొన్నారు.

గుడివాడరూరల్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని ముడా వైస్ చైర్మన్, మండల ప్రత్యేకాధికారి కంభంపాటి రాజ్యలక్ష్మి అన్నారు. కల్వపూడి అగ్రహారం సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఎంపీపీ గద్దే పుష్పరాణితో కలిసి పలువురికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ, సర్పంచ్ పోటూరి వెంకటేశ్వరమ్మ, పర్నాస సర్పంచ్ గొర్ల రాజేష్, తహసీల్దార్ కె.ఆంజనేయులు, ఎంపీడీవో వెంకటరమణ, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, సచివాలయాల కన్వీనర్ కారే జోసఫ్, ఈవోపీఆర్డీ దేవరపల్లి వెంకటేశ్వరరావు, నాయకులు పి.శ్రీమన్నారాయణ, గద్దే రాము, మురాల నగేష్, నాగమణి, బాబి పాల్గొన్నారు.

గుడివాడ టౌన్: జగనన్న సురక్ష కార్యక్రమం మంగళవారం పట్టణంలోని 24వ వార్డులో జరిగింది. ఆర్డీఓ పద్మావతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 401 మందికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు మల్లిపూడి శ్రీనివాస చక్రవర్తి, వీరిశెట్టి నరసింహరావు, డీటీ సుబ్రహ్మణ్యం, టీపీఓ నాగేంద్ర ప్రసాద్, ఉద్యోగులు పాల్గొన్నారు.

మండవల్లి: మండలంలోని లింగాలలో జగనన్న సురక్ష కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. దరఖాస్తుదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. మండల స్పెషల్ ఆఫీసర్ బాబ్జీ, ఎంపీడీఓ టీకే వెంకటరమణ దరఖాస్తుదారులకు సర్టిఫికెట్లు అందజేశారు.మొక్కలు నాటారు. సర్పంచ్ బోయిడి ధనలక్ష్మి, తహశీల్దార్ కె.రాజ్‌కుమార్, ఆర్ఐ పద్మరోజా, కార్యదర్శి ఎస్‌వీ రాధిక పాల్గొన్నారు.

కైకలూరు: కైకలూరు మండలం పల్లెవాడ, కలిదిండి మండలం కోరుకొల్లు సచివాలయాల వద్ద జగనన్న సురక్ష గ్రామ సభలు మంగళవారం నిర్వహించారు. అధికారులు మొక్కలు నాటారు. తహసీల్దార్‌లు బి.మురళీకృష్ణ, సుబ్రహ్మణ్యస్వామి, కలిదిండి ఎంపీడీవో జి రాంబాబు, పల్లెవాడ సర్పంచ్ దుట్టా మణి, సొసైటీ అధ్యక్షుడు గంగుల అశోక్, కైకలూరు ఈవోఆర్డీ రవిశంకర్, ఎంఈఓ డి.రామారావు, పంచాయతీ కార్యదర్శి రాగాల ఉదయ్‌కుమార్, వైఎస్సార్ సీపీ నేతలు, అధికారులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు(విన్నకోట): మండలంలోని విన్నకోటలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. 374 ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన్, ఎంపీడీఓ దారపు శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ ముత్యాల సాంబయ్య, నాయకులు పాలేటి శివ సుబ్రహ్మణ్యం (చంటి), మండల పరిషత్ ఉపాధ్యక్షుడు సాయన వెంకట రవికుమార్, ఎం. అర్జునరావు, కె.శివనాగ జయ ప్రసాదు, డీటీ కనకదుర్గ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం తొలగింపు

గుడివాడ టౌన్: స్థానిక బంటుమిల్లి రోడ్‌లోని శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానానికి చెందిన ఖాళీ స్థలం కబ్జాచేసే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన షెడ్డును మంగళవారం దేవాదాయ శాఖ అధికారులు తొలగించారు. కోట్లాది రూపాయల విలువచేసే ఈ స్థలంలో రాత్రికి రాత్రి రేకులషెడ్డు వేసి అందులో సాయిబాబా విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ఏర్పాటు చేసేశారు. దీనిని గమనించిన అధికారులు పోలీసుల సహాయంతో షెడ్డును తొలగించి హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.

సంక్షిప్త వార్తలు

సుబ్బారాయుడికి అభిషేకాలు

ముదినేపల్లి రూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం–చేవూరుపాలెం సెంటర్లోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామిఆలయంలో స్వామికి మంగళవారం భారీ సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు. ప్రతి మంగళవారం వివిధ ప్రాంతాల నుంచి అనేక మంది భక్తులు వచ్చి స్వామివారికి అభిషేకాలు చేయించుకుంటారు. స్వామివారి పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకుని అనంతరం అభిషేకాలు చేయించుకున్నారు. ప్రధాన అర్చకుడు తోలేటీ వీరభద్రశర్మ ఆధ్వర్యంలో 100కు పైగా అభిషేకాలు జరిగినట్లు ఆలయ వర్గాలు తెలిపాయి.

సాగు పత్రాలు జారీ చేయండి

పామర్రు(తోట్లవల్లూరు): పంట పొలం సాగు చేస్తున్న సాగు రైతులకు సాగు హక్కు పత్రాలు జారీ చేయాలని కృష్ణాజిల్లా వ్యవసాయ అధికారి ఎస్. పద్మజ అన్నారు. తోట్లవల్లూరు మండలంలోని భద్రిరాజు పాలెం, చాగంటిపాడు, సొత్ వల్లూరు గ్రామాల్లోరైతు భరోసా కేంద్రాలను మంగళవారం ఆమె సందర్శించారు. రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. సొత్‌వల్లూరు రైతు భరోసా కేంద్రం, ఆర్‌బీకేలలో పని చేస్తున్న సిబ్బందితో సమావేశం నిర్వహించారు. పద్మజ మాట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ మొదలైందని, ఈ నేపథ్యంలో రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు నిల్వ ఉంచి రైతులకు నాణ్యమైన ఎరువులు సరఫరా చేయాలని అన్నారు. అలసత్వం వహిస్తే వారిపై చర్యలు తీసుకోవడానికి వెనుకాడేది లేదని అన్నారు. జిల్లా ఉప సంచాలకులు మనోహర్, పామర్రు, తోట్లవల్లూరు మండల వ్యవసాయశాఖ అధికారులు శివనాగరాణి, జి. నాగేశ్వరరావు, ఏఈవోలు, వీఏఏలు, వీహెచ్‌లు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు టిడ్కో ఇళ్ల అప్పగింత

గుడివాడ టౌన్: స్థానిక కైకాల సత్యన్నారాయణ కళామందిరంలో మంగళవారం లబ్ధిదారులకు నివాస ధృవీకరణపత్రం, తాళాలను మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ అందజేశారు. ఎ–14 నుంచి ఎ–25 వరకు 404 మంది లబ్ధిదారులకు తాళాలు అందజేశారు. మున్సిపల్ ఉద్యోగులు, రెవెన్యూ, హౌసింగ్ ఉద్యోగుల సమక్షంలో లబ్ధిదారులకు కేటాయించిన ప్లాట్లను చూపి లబ్ధిదారుడు సంతృప్తి చెందాక ఇంటిని అప్పగిస్తున్నట్లు ఆయన తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మండలి హనుమంతరావు, కె ఆంజనేయ ప్రసాదు, జోగా కిషోర్, షేక్ బాజీ, నీలాకాంత్, ఎస్ శ్రీనివాస్, సర్దార్‌బేగ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్‌లు వంగలపూడి కనకబాబు, మాదాసు వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

నైతిక విలువలపై అవగాహన

గుడివాడ టౌన్: భారత్ వికాస్ పరిషత్ వ్యవస్థాపక దినోత్సవం మంగళవారం స్థానిక సత్యన్నారాయణపురంలోని సిద్ధార్థ హైస్కూల్‌లో జరిగింది. భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చోడవరపు విజయకుమార్ విద్యార్థులకు భారత్ వికాస్ పరిషత్ విశిష్టతను వివరించారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించడం, క్రమశిక్షణ ఐక్యత వంటి అంశాలను విద్యార్థులకు తెలియజేశారు. జిల్లా అధ్యక్షుడు రూప్‌చంద్ జైన్, గుడివాడ శాఖ అధ్యక్షుడు జ్ఞాన్‌చంద్ జైన్, కార్యదర్శి ఎన్.శేషగిరిరావు, కోశాధికారి హరి, పూర్వ అధ్యక్షులు ఉరిటి రామారావు, చిన్నం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

బడి మానివేసిన విద్యార్థుల గుర్తింపు

మండవల్లి: అల్లినగరంలో బడి మానివేసిన ఇరువురు విద్యార్థులను ఉపాధ్యాయులు గుర్తించి మళ్లీ వారిని పాఠశాలలో చేర్పించారు. గ్రామానికి చెందిన గుమ్మడి సంతోష్, గుమ్మడి సలోమి పాఠశాల పునః ప్రారంభం తరువాత రావడం లేదని గుర్తించిన హెచ్ఎం, ఉపాధ్యాయులు, సీఆర్పీ వారి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి ఒప్పించారు. చిన్నారులను సీఆర్పీ సుబ్రహ్మణ్యం, హెచ్ఎం ఎం.నాగలక్ష్మి, ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు లింగాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం చేర్పించారు.

పెరటి స్థలంలో మొక్కల పెంపకం

మండవల్లి: కొర్లపాడులో ప్రకృతి వ్యవసాయ డిజిటల్ సీఆర్పీ గౌతమ్‌కుమార్, మండల ఇన్‌చార్జి నాగవిజయ ఆధ్వర్యంలో వి. కృష్ణమూర్తికి చెందిన పెరటి స్థలంలో సూర్యమండల ఆకారంలో కూరగాయల మొక్కలు నాటారు. ముందుగా విత్తనాలను బీజామృతంతో విత్తనశుద్ధి చేసినట్టు అధికారులు తెలిపారు. గౌతమ్‌కుమార్ మాట్లాడుతూ తక్కువ స్థలంలో తక్కువ ఖర్చుతో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ఆరోగ్యకరమైన కూరగాయలు పండించి కుటుంబ అవసరాలకు వినియోగించుకోవలని కోరారు. కార్యక్రమంలో ఐసీఆర్పీలు రామారావు, రామాంజనేయులు, నాగవాణి పాల్గొన్నారు.

సబ్సిడీపై టమాటాల విక్రయం

పామర్రు: ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో కేజీ టమాటాలు వంద రూపాయలకు పైమాటే..ఈ సమస్యపై ప్రభుత్వం దృష్టి సారించి రైతు బజారుల ద్వారా వినియోగదారులకు కేజీ టమాటాలను రూ.50లకే అందజేస్తోంది. పామర్రులోని రైతు బజారులో టమాటాలను సబ్సిడీపై కేజీ రూ.50లకే అందజేస్తున్నామని రైతు బజారు ఎస్టేట్ అధికారి బలిజేపల్లి శ్రీనివాసరావు తెలిపారు. సబ్సిడీపై సరఫరా చేసిన టమాటాలను కొనుగోలు చేయాలన్నారు.

ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సాహకాల పంపిణీ

పామర్రు: పదవ తరగతి 2022–23 ఏడాదిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు స్థానిక కంచర్ల రామారావు జెడ్పీహైస్కూల్‌లో మంగళవారం నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. హైస్కూల్ నిర్మాణ దాత కంచర్ల రామారావు జ్ఞాపకార్థం పదో తరగతిలో ప్రతిభ కనబర్చిన వారికి నగదు ప్రోత్సాహకాలనుఅందించారు. తెలుగు, ఇంగ్లిష్ మీడియంలో మొదటి మూడు స్థానాలు సాధించినవారికి రూ.15 వేలు, రూ.10 వేలు, రూ.5 వేల వంతున అందజేశారు. ఎన్ఆర్ఐ గుజర్తి రామకృష్ణారెడ్డి స్థానికులు బొమ్మారెడ్డి కోటిరెడ్డి రూ.30 వేలు అందజేశారు. పూటుకూరి చలపతిరావు పాఠశాల విద్యార్థులకు 109 స్టీల్‌ప్లేట్లను పంపిణీ చేశారు. హెచ్ఎం ఏ ఇందిరా రాణి, ఎస్ పద్మజ, చక్రవర్తి, స్టాఫ్ సెక్రటరీ ఆర్ లక్ష్మీకుమారి పాల్గొన్నారు.